క్లుప్తంగా

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

జమ్మలమడుగు: మున్సిపల్ సాధారణ సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ అధ్యక్షతన ఉదయం 11గంటలకు మున్సిపల్ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. మొదట మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటించిన తర్వాత సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజల సమస్యలపై, జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

రేపు శ్రీలక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి కల్యాణం

వేంపల్లె : స్థానిక పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మీవృషభాచలేశ్వరస్వామి దేవస్థానం ఎద్దుల కొండపై వేంపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య సహకారంతో బుధవారం ఉదయం 10గంటలకు శ్రీలక్ష్మీవృషభాచలేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, రాచినేని వేణుగోపాల్ సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, నాయకులు

చింతకొమ్మదిన్నె : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎంపీడీఓ కుల్లాయిబాబు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సురేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంభం బాలగంగిరెడ్డి, జిల్లా నాయకులు ఓబులేసు, రుద్రమూర్తి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై ఫిర్యాదు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట గంగమ్మ దేవస్థానానికి చెందిన భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆలయ ఈఓ రవిశేఖర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చింతకొమ్మదిన్నె గ్రామం సర్వే నంబర్ 1257/1 విస్తీర్ణం 12.60 ఎకరాల భూమి గంగమ్మ దేవస్థాన భూమిగా రికార్డులలో ఉందని, సుమారు పది సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు కూడా మాన్యువల్ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేశారని తెలిపారు. ఆ భూమిలోని కొంత భాగాన్ని గతంలో లీజుకు ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం చెట్లు పెంచడానికి గుంతలు తీశామని తెలిపారు. అయితే స్థానిక కొత్తపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుంతలు పూడ్చి, భూమి తనదేనని, రిజిస్టర్ కూడా చేసుకున్నామని దేవస్థాన సిబ్బందిని అడ్డుకున్నారని పేర్కొన్నారు. సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఈఓ కోరారు. ఈ ఫిర్యాదుపై చింతకొమ్మదిన్నె సీఐ శివశంకర్ నాయక్‌ను మంగళవారం వివరణ కోరగా.. గంగమ్మ దేవస్థానం ఈఓ ఫిర్యాదు చేశారని, విచారించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి



విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈఓ శివప్రసాద్

ఎర్రగుంట్ల : విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన హెచ్ఎం రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 46 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను బయట పెట్టేందుకు ఇటువంటి ప్రదర్శనలు వేదికలు అవుతాయని చెప్పారు. విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు కావడానికి ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే ప్రోత్సహించాలని కోరారు. మూడు విభాగాల్లో విజేతలను ప్రకటించారు. అదేవిధంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు మరింత సాధన చేయాలని సూచించారు.

నివాళి

సింహాద్రిపురం : వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తల్లి లక్ష్మీనరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు శివారెడ్డి, కిశోర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, వెలుగోటి చంద్రశేఖరరెడ్డి, పవన్‌చంద్రారెడ్డి, జాఫర్, రాజాబాబు, జయచంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి సోమవారం కోవరంగుంటపల్లె గ్రామానికి వెళ్లి లక్ష్మీనరసమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చారు.

- న్యూఇయర్ లింక్‌తో బహుపరాక్
- ఫేక్ లింక్‌లు ఓపెన్ చేస్తే అంతే సంగతులు
- రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్లు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

గ్రీటింగ్.. చీటింగ్



ఎర్రగుంట్ల: నూతన సంవత్సర వేళ సైబర్ మోసగాళ్లు సరికొత్త మోసాలకు సిద్ధమయ్యారు. న్యూ ఇయర్ విషెస్ పేరిట మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్‌ల ద్వారా సందేశాల లింక్‌లు సైబర్ కేటుగాళ్లు పంపిస్తున్నారు. గుర్తు తెలియని నంబర్ల ద్వారా వచ్చే ఈ లింక్‌లు ఏమాత్రం క్లిక్ చేసినా మీ బ్యాంకు ఖాతాల్లో నగదు క్షణాల్లో సైబర్ నేరగాళ్ల మాయం చేస్తారు. ఈ నేపథ్యంలో వచ్చే న్యూ ఇయర్ శుభాకాంక్షలు పాటు ప్రజలకు ఫోన్ల మెసేజ్‌ల వాడకం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఇలా మస్కా కొడతారు

కొత్త సంవత్సరం 2025లోకి అడుగు పెడుతున్నాం. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి విషెస్ హంగామా మొదలవుతుంది. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు విషెస్ చెప్పేందుకు ప్రతి ఒక్కరూ ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. కొందరు వినూత్నంగా ఆలోచిస్తూ మొబైల్‌లో వచ్చే రకరకాల చిత్రాలు, సందేశాలతో మెసేజ్‌లు పంపుతారు. అయితే, ఇదే అదనుగా చేసుకొని సైబర్ కేటుగాళ్లు ఇక్కడే రంగంలోకి దిగుతారు. మీకు నచ్చేవిధంగా మీ పేరుతో గ్రీటింగ్ సందేశాలను పంపుకోవచ్చని చెబుతూనే మీరు చేయాల్సిందల్లా.. ఈ కింద లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని అంటారు. మన మొబైల్‌లోని టెలిగ్రామ్, వాట్సాప్‌లకు ఏపీకే (ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్) ఫైల్స్ రూపంలో మెసేజ్‌లు పంపుతారు. పొరపాటున లింక్‌పై క్లిక్ చేస్తే అంతే సంగతులు. మన ఫోన్‌లో సమాచారమంతా వారికి ట్రాన్స్‌ఫర్ అవుతుంది. కాంటాక్ట్ నెంబర్లు, ఫొటోలు వీడియోలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో పాటు డాక్యుమెంట్ ఫైళ్లు సైతం వారికి చేరిపోతాయి.

నిశితంగా పరిశీలించాలి

రకరకాల గిఫ్ట్ ఓచర్లు, గ్రీటింగ్స్, ట్రావెల్, గ్యాడ్జెట్స్, ఫ్యాషన్లపై ఇచ్చే డిస్కౌంట్లను ఒకటికి నాలుగు సార్లు నమ్మదగినవా..? కాదా..? అన్నది పరిశీలించారు. వాటి రివ్యూస్ చూస్తూ వెరిఫైడ్, అథెంటిక్ వెబ్‌సైట్లలోకి వెళ్లి ఆఫర్లను తెలుసుకునేందుకు ప్రయత్నించాలి. అలాగే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునే సమయంలో కూడా అప్రమత్తంగా ఉండాలి.

క్లిక్ చేయొద్దు



అపరిచిత వ్యక్తులు పంపించే ఏపీకే ఫైల్స్ మెసేజ్‌లపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు. వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తారు. విషెస్ చెప్పాలనుకునే వారు ఫోన్ ద్వారా మాట కలపడం, లేదంటే సందేశాన్ని పంపిండి. వీలైతే వ్యక్తిగతంగా కలుసుకోవడం మంచిది, నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగాజరుపుకోవాలి.

–నరేష్‌బాబు, సీఐ, యర్రగుంట్ల అర్బన్ పోలీస్‌స్టేషన్

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నిలుపుదాం



మున్సిపల్ చైర్మన్‌కు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న జేవీవీ నాయకులు

పులివెందుల టౌన్ : పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు తెలుపుదామని, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా పులివెందులను తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో వరప్రసాద్‌ను జేవీవీ నాయకులు కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ×గ్రీట్ విత్ గ్రీన్స్ తో శుభాకాంక్షలు తెలుపాలని, ప్రాణం లేని బొకే కన్నా, ప్రాణం ఉన్న మొక్కే ముద్దు అని విలువైన వస్తువులు, కానుకలు, గిఫ్టులను ఇచ్చే బదులుగా పచ్చని మొక్కలతో శుభాకాంక్షలు ఈ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను ప్రజలు జరుపుకోవాలన్నారు. అనంతరం ఆయన జేవీవీ జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా జన విజ్ఞాన వేదిక రూపొందిన ×గ్రీట్ విత్ గ్రీన్స్ అనే పోస్టర్లను ఆవిష్కరించారు. డీఎల్‌డీఓ జల్లా శ్రీనివాస్, జేవీవీ నాయకులు ఎస్ఎండీ యూనస్, మహ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దుకాణదారులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తా చెదారాలను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ గదులను మున్సిపల్ కమిషనర్ రాముడుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌కు గదులకు వేలాది రూపాయలు బాడుగలు చెల్లిస్తున్నప్పటికీ, గదుల ఎదుట తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు అడ్డం పెట్టడంతో వ్యాపారాలు జరగడంలేదని గుత్తేదారులు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మహిళ మార్ట్‌కు వెళ్లే మెట్ల కింద తోపుడు బండ్లు పెట్టడంతో చెత్తా చెదారాలు చేరి దుర్వాసనలు వెదజల్లుతోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణదారులకు సూచించారు. సివిల్ సప్లయ్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోండి



అర్బన్ సీఐకి వినతిపత్రం అందజేస్తున్న జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లె కిశోర్ కుమార్

పులివెందుల రూరల్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు, క్రిస్మస్, సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పులివెందుల పట్టణంలో జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లె కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే ఈ నెల 24, 25వ తేదీలలో కొంతమంది వ్యక్తులు ఫ్లెక్సీలను చించివేశారని సోమవారం సాయంత్రం పులివెందుల అర్బన్ సీఐ నరసింహులుకు కిశోర్‌కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఫ్లెక్సీలు చించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

జమ్మలమడుగు: భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ ఏఐటీయూసీ కన్వీనర్ నాగేంద్ర కోరారు. సోమవారం స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప కార్మికుల జీవితాలు మారడం లేదని పేర్కొన్నారు. పనులు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టం చేసి కార్మికులకు అందించాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

వేంపల్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమితాషా రాజీనామా చేయాలంటూ నిరసన తెలిపిన ఉపాధ్యాయుడు బందెల రామాంజనేయులుపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ కోరారు. సోమవారం మండల విద్యాశాఖ అధికారి జాఫర్ సాదిక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బందెల రామాంజనేయులు పలు రాజకీయ పార్టీ నేతలతో కలసి కేంద్ర మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారని తెలిపారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



రక్తదానం చేస్తున్న యువకుడు

వేంపల్లె : స్థానిక కడప రోడ్డులో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణిలు, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సోమవారం ఖాన్ కార్స్రా, గురు ప్రసాద్ న్యూట్రిషన్ సెంటర్ సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు 100 మందికిపైగా యువకులు రక్తదానాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం అంటే మరొకరికి ప్రాణాన్ని కాపాడడమేనన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడుతూ.. వారికి మేమున్నామని ధైర్యం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అలాంటి దానాన్ని చేయడానికి ముందుకొచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఖాన్ కార్స్రా చైర్మన్ ఎం.తారిక్ అలీ, సభ్యులు ఎస్‌డీ సమీర్, మదర్వావలి, నాయబ్, మహమ్మద్ ముస్తాక్, రాహుల్, లోకేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి అందని రేషన్

ఆందోళనలో వంట ఏజెన్సీలు

పులివెందుల రూరల్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి రేషన్ నాలుగు నెలల నుంచి సరఫరా కాలేదని మధ్యాహ్న భోజన పథక వంట ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి రేషన్ సరఫరా కాకపోతే పాఠశాలలో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం పిల్లలకు భోజనం ఎలా చేయాలని వారు వాపోతున్నారు. రేషన్ బియ్యాన్ని అప్పు తెచ్చుకొని వంట వండుతున్నట్లు వంట ఏజెన్సీ నిర్వాహకులు పేర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రేషన్ బియ్యం సరఫరా కాలేదని వాపోయారు. ఈ విషయమై ఎంఈఓ రామానాయుడును వివరణ కోరగా.. నాలుగు నెలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి రేషన్ బియ్యం సరఫరా చేయలేదని, ఈ విషయాన్ని డీఈవోకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక



సైన్స్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలు

మైదుకూరు : మైదుకూరులోని జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్‌లో సోమవారం జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నుంచి మూడు విభాగాల్లో ఒక్కో ప్రాజెక్టును జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేశారు. మండలంలోని పాఠశాలల నుంచి విద్యార్థులు తీసుకొచ్చిన సైన్స్ ప్రాజెక్టులతో జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ప్రదర్శనకు ఉంచిన ప్రాజెక్టులను ఎంఈఓ –2 నరహరిశర్మ, జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని, బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్ పరిశీలించారు. వీటిలో వ్యక్తిగత విభాగంలో కస్తూరిబా పాఠశాలకు చెందిన విద్యార్థిని నిహారిక తయారు చేసిన అగ్రికల్చర్ మోటార్ కంట్రోల్ ప్రాజెక్టును న్యాయ నిర్ణేతలు జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. గ్రూప్ విభాగంలో మైదుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు పి.నాగభవేష్, పి.బాబు, సందీప్ తయారు చేసిన అల్కహాల్ సెన్సింగ్ అలెర్ట్ ఇంజిన్ ప్రాజెక్టును, టీచర్ విభాగంలో మైదుకూరు జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు సురేంద్ర నాయక్ తయారు చేసిన చంద్రయాన్ –3 ప్రాజెక్టును జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయుడికి ఎంఈఓలు పద్మలత, నరహరి శర్మ బహుమతులను అందజేశారు. ఉపాధ్యాలు ఎల్. సూర్యనారాయణరెడ్డి, మీసాల మునయ్య, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్, విద్యావతి పాల్గొన్నారు.

చారిత్రక ప్రాంతాలపై అవగాహన అవసరం

వైవీయూ : యువత నిరంతరం ఉత్సాహంగా ఉండేందుకు ఉత్సాహం చూపాలని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో 5 రోజులపాటు విశాఖ యువతకు ఇంటర్ డిస్టిక్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ ప్రభుత్వం యువతను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ఉంటుందని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కేసుల పరిష్కారంలో అలసత్వం చేయొద్దు

డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు రూరల్: కేసుల పరిష్కారంలో అలసత్వం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జమ్మలమడుగు డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారికి భరోసా కల్పిస్తు న్యాయం చేయాలన్నారు. కేసుల దర్యాప్తు న్యాయబద్ధంగా చేసిన నిదింతులకు త్వరగా శిక్షలు పడేలా విచారణాలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. అంతే కాకుండ ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యే దృష్టి సారించాలని ఆదేశించారు. గతంలో రౌడీషీటర్లుగా ఉన్న వారి కదలికలపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోని రావాలని కోరారు. సీఐ ఎస్.లింగప్ప, ఎస్ఐ బి. రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. వీరయ్య



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ నాగలక్ష్మి

వల్లూరు: మినుము పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఊటుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ. వీరయ్య తెలిపారు. అపరాల ఆదర్శ గ్రామం పథకంలో భాగంగా వల్లూరు మండలంలోని దిగువపల్లె గ్రామంలో సోమవారం క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కే. వెంకట శివారెడ్డి పొలంలో సాగు చేసిన మినుము పంటను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపరాల ఆదర్శ గ్రామం పథకంలో భాగంగా దిగువపల్లె, అంబవరం, నల్లపురెడ్డి పల్లె గ్రామాలలోని రైతులకు మినుము పంటకు సంబంధించి ఎల్‌బీజీ – 904 మరియు వీబీఎన్ – 08 రకాల విత్తనాలను దాదాపు 375 ఎకరాలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్‌బీజీ – 904 అనే మినుము రకం పల్లాకు తెగులును తట్టుకుంటుందని, ఇది అన్ని కాలాలకు అనువైన పాలిష్ రకమని తెలిపారు. ఈ రకం సాగు చేసిన 70 నుంచి 75 రోజులలో పంట చేతికి వస్తుందని, ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు. రసాయన పురుగు మందులను విచక్షణారహితంగా వాడకుండా ఖర్చులను తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ టీ. మహేష్ బాబు, యువ నిపుణులు ఆర్. గిరీష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

పులివెందుల రూరల్ : సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే వేరుశనగ పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నరంగాపురంలో గ్రామంలో ఆహారం, పోషకాల భద్రత, వంట నూనెలు, నూనె గింజలు, జాతీయ యంత్రం పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ నాగలక్ష్మి గ్రామంలోని శనగ పంటను పరిశీలించి రసం పీల్చే పురుగులను గమనించారు. రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు పచ్చ పల్లాలు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సురేష్, ఐసీఆర్పీ మునిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పులివెందుల టౌన్ : దుకాణదారులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తా చెదారాలను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ గదులను మున్సిపల్ కమిషనర్ రాముడుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌కు గదులకు వేలాది రూపాయలు బాడుగలు చెల్లిస్తున్నప్పటికీ, గదుల ఎదుట తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు అడ్డం పెట్టడంతో వ్యాపారాలు జరగడంలేదని గుత్తేదారులు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మహిళ మార్ట్‌కు వెళ్లే మెట్ల కింద తోపుడు బండ్లు పెట్టడంతో చెత్తా చెదారాలు చేరి దుర్వాసనలు వెదజల్లుతోందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణదారులకు సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెలవెలబోతున్న రెవెన్యూ సదస్సులు



రెవెన్యూ సదస్సులో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

పులివెందుల రూరల్ : రైతుల సమస్యలు పరిష్కరించాలన్న లక్ష్యంతో మీ భూమి – మీ హక్కు పేరుతో డిసెంబర్ 6 నుంచి జనవరి 7 వరకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. అధికారులు నిర్లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు వెలవెలబోతున్నాయి. మండల పరిధిలోని ఎర్రబ్రండ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 11గంటలవుతున్నా సంబంధిత అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో గ్రామస్తులు కూడా రెవెన్యూ సదస్సుకు హాజరు కాలేదు. దీంతో అధికారులు లేక ప్రజలు రాక కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గత ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను ఎవరు రెవెన్యూ సదస్సులో చెప్పకూడదని అధికారుల ఆంక్షలు విధించారు. దీంతో గ్రామాల్లోని ప్రజలు రెవెన్యూ సదస్సులకు నామమాత్రంగా హాజరై చిన్న, చిన్న సమస్యలు చెప్పి వెళ్లిపోతున్నారు. అధికారులు మాత్రం ఫొటోలకు ఫోజులిచ్చి కొన్ని మాటలు చెబుతూ రెవెన్యూ సదస్సులను ముగిస్తున్నారు.

ఆర్ఐఎఫ్, వైవీయూ మధ్య ఎంఓయూ

వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయం, ఒడిస్సా భువనేశ్వర్‌లోని ప్రఖ్యాత పరిశోధన సంస్థ రీసెర్చ్ ఇండియా ఫౌండేషన్ (ఆర్ఐఎఫ్) మధ్య పరస్పర అవగాహన ఒప్పందం (మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్) కుదిరింది. రీసెర్చ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి ఎల్. వెంకటేశంరెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి వైస్ చాన్సలర్ ఆచార్యకే కృష్ణారెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను పరస్పరం అందుకున్నారు. ఒప్పంద పత్రాలపై వైవీయూ రిజిస్ట్రార ఆచార్య పద్మ, వెంకటేశం రెడ్డి సంతకాలు చేశారు. బోధన, పరిశోధన, సామర్థ్య పెంపుదలతో విద్యాపరమైన పురోగతిని పెంపొందించడానికి ఈ రెండు సంస్థలు పరస్పరం కట్టుబడి ఉన్నాయి. అకడమిక్ సహకారం, పరిశోధన ఆవిష్కరణ, పరిశోధన, అకడమిక్ స్కిల్ అభివృద్ధిని ప్రోత్సహించడం భాగస్వామ్య లక్ష్యాలుగా నిర్ణయించుకున్నారు. విద్యా మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, ఆన్‌లైన్, డ్యూయల్, ఎల్ఎంఎస్ విధానంలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సుల అభివృద్ధి చేయనున్నారు. నాలెడ్జ్ షేరింగ్, కోర్సులు, పరిశోధన ప్రాజెక్టుల అభివృద్ధికి సాంకేతిక నైపుణ్యం వనరులను అందించుకుంటామని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, వైవీయూ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డి వెల్లడించారు.

హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

ఎర్రగుంట్ల : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా 31వ తేది అర్ధరాత్రి ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని యర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు, కలమల్ల ఎస్ఐ తిమోతి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వారు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అలా కాకుండా మద్యం సేవించి రోడ్లుపైకి వచ్చి హంగామా సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 31వ తేదీ రాత్రి నుండి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తొలగించి పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించినా చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు సూచనలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని కోరారు.

సెక్షన్ 30 అమలు

కమలాపురం: కమలాపురం సర్కిల్ పరిధిలో 31వ తేదీ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని కమలాపురం సీఐ ఎస్‌కే రోషన్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ, కడప డీఎస్పీ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువకులు రోడ్లపై చిందులు వేయడం, అనవసరంగా బైకుల్లో తిరగడం చేయరాదన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే మోటార్ వాహనాల చట్టం 185 ప్రకారం రూ.10వేల జరిమాన లేదా 6 నెలల జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. కమలాపురం పరిధిలోని సంబటూరు బస్టాండు, క్రాస్ రోడ్డు, కడప–కమలాపురం ప్రధాన రహదారిలో నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై రాత్రి 10 గంటల నుంచి ఉదయం 3 గంటల వరకు పోలీసులు గస్తీ నిర్వహిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ ఎస్‌కే రోషన్, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి ప్రజలు మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం అర్బన్ సీఐ లింగప్పతో కలసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువకులు తమ మోటార్ బైక్‌లకు సైలెన్సర్లు తీసి పెద్ద శబ్దాలతో రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. మంగళవారం రాత్రి ప్రధాన కూడళ్లలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తామని తెలిపారు. నూతన సంవత్సరాన్ని ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోండి

కొండాపురం: న్యూ ఇయర్ వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కొండాపురం ఎస్ఐ విద్యాసాగర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి రోడ్లుపైకి వచ్చి హంగామా సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.